ప్రజాశక్తి

బుధవారం 9 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అనాథ శిశువులను

నా పిల్లల్లాగే చూసుకుంటా..

- వారి బాగోగులను స్వయంగా పర్యవేక్షిస్తా..
- కలెక్టర్ వెంకటమురళి

శిశు గృహాలో పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'అనాథ శిశువులను నా పిల్లలను చూసుకున్నట్లే చూసుకుంటా.. వారి బాగోగులు స్వయంగా పర్యవేక్షిస్తా..' అని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. బాపట్ల పట్టణంలో మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే శిశుగృహ, బాలసదన్‌లను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలుగురు శిశువులే ఉండగా దస్త్రాలలో తొమ్మిది మంది అనాథ శిశువులు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఏడాది లోపు వయసు ఉన్న నలుగురు శిశువులనే ఇక్కడే ఉంచామని, మిగిలిన చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్నారని సంబంధిత అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. అనాథ శిశువులకు అందిస్తున్న పోషణ, వారి సంరక్షణ చర్యలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలను ఆయన పరిశీలించారు. శిశు గృహ మేనేజర్, మరొక సిబ్బంది విధులకు ఆలస్యంగా రావడంపై చార్జి మెమో జారీ చేయాలని ఆదేశించారు. ఏడాది బాలిక బలహీనంగా ఉండటంపై సిబ్బందిని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా ఆ బాలిక ఏమి తింటున్నా వాంతులు అవుతున్నాయని, దీంతో బలహీన పడిందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో కలెక్టర్ ఫోన్ లోనే మాట్లాడారు. ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఏరియా వైద్యశాలలోని చిన్నపిల్లల వైద్యులు ప్రతిరోజూ శిశు గహాన్ని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం లోగా ఒక సమయాన్ని ఎంచుకుని వైద్య పరీక్షలు చేసి వెళ్లాలని ఆదేశించారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అనాథ శిశువులు ఆశ్రయం పొందుతున్న శిశు గహంలో సిసి కెమెరాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ పనిచేసే సిబ్బందిలో ఒక ఆయా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అనాథ పిల్లలను ఆమె కొడుతున్నట్లు సమాచారం ▶ 2లో

వెట్టిచాకిరీ కోసం

ఎస్టీలను అమ్మేస్తున్నారు..

- కలెక్టర్‌కు బాధిత దంపతుల ఫిర్యాదు
- ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం

ప్రజాశక్తి-రేపల్లె

'వెట్టిచాకిరీ చేయించేందుకు 15 ఏళ్ల క్రితం తమను అమ్మేశారు.. బొబ్బర్లంకకు చెందిన ఇతర ఎస్టీలను కూడా ఇలాగే అమ్మేస్తున్నారు.. మాకు రక్షణ కల్పించండి' అంటూ రేపల్లె మండలం, బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ దంపతులు కలెక్టర్‌కు సోమవారం నాడు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచా రణకు ఆదేశించారు. ఎస్టీలను అమ్మేయడంపై ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి. శంకరరావు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధిత ఎస్టీ దంపతులు

బాధితుల కథనం ప్రకారం..బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ దంపతులు నంబూరు పద్మ, అగ్నిని కొందరు దళారులు 15 ఏళ్ల క్రితం కృష్ణా జిల్లా ఎలిసేటిదిబ్బకు పంపి వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. తొలుత చెన్ను కోటేశ్వరరావు వీరిని పీతల వేట కోసం ఎలిసేటిదిబ్బకు పంపారు. రెండు సంవత్సరాల తర్వాత చెన్ను వెంకటేశ్వరరావుకు రూ.40 వేలకు విక్రయించాడు. అక్కడ అడవిలోకి వెళ్లి పీతలు వేట చేసి వారికి అందిస్తే ఈ దంపతులకు బియ్యం, కూరగాయలు ఇచ్చేవారు. వీరితో చెన్ను వెంకటేశ్వరరావు ఏడేళ్లు పని చేయించుకుని చెన్ను ఏగేసు అనే వ్యక్తికి రూ.70 వేలకు విక్రయించాడు. అనంతరం ఏగేసు వీరిని చెన్ను అశ్వేశ్వరరావుకు రూ.1.20 లక్షలకు విక్రయించాడు. తమ వయసు అరవై ఏళ్లు దాటినా ఇంతవరకు ఆధార్, రేషన్ కార్డులు లేవని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘాల నాయకుల సహకారంతో స్వగ్రామం బొబ్బర్లంకకు వచ్చిన తనకు ఆధార్ కార్డు వచ్చినట్లు పద్మ తెలిపారు. భర్త అగ్నికి మాత్రం ఇంకా రాలేదన్నారు. నల్లబాబు అనే వ్యక్తి బొబ్బర్లంకకు చెందిన ▶ 2లో

పౌష్టికాహార పక్షోత్సవాల విజయవంతానికి కృషి

▶ 2లో

10 గంటల పాటు విచారణ

ఎస్పీ ఎదుట రెండో రోజు హాజరైన డాక్టర్ ప్రభావతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టడీలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి రెండో రోజైన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు ఆమె చేరుకున్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ డాక్టర్ ప్రభావతిని సుమారు 10 గంటల పాటు విచారించారు. కేసుకు సంబంధించిన అనేక అంశాలపై డాక్టర్ ప్రభావతిని జిల్లా ఎస్పీ ప్రశ్నించారు. ఆయా ప్రశ్నలకు ఆమె పొడిపొడిగా సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు శరీరంపై గాయాల నివేదికను ఎందుకు తారుమారు చేశారు? ఎవరైనా మీపై ఒత్తిడి తెచ్చారా? అనే ప్రశ్నలకు డాక్టర్ ప్రభావతి దాటవేసే ధోరణిలో సమాధానం ఇచ్చినట్లు సమాచారం. విచారణ అనంతరం రాత్రి 9 గంటలకు డాక్టర్ ప్రభావతి గుంటూరుకు పయనమయ్యారు.

గ్యాస్ ధరలు

తగ్గించే వరకు ఉద్యమం

- ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని మంగళవారం నాడు ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఒంగోలులో ఐద్వా ఆధ్వర్యంలో సిలిండర్లతో నిరసన తెలపగా.. బాపట్లలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.

ఒంగోలులో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించాలని ఐద్వా డిమాండ్ చేసింది. నగరంలోని సత్యనారాయణపురంలో ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ గహ అవసరాలకు వినియోగించే గ్యాస్‌పై, ఉజ్వలపథకం లబ్ధిదారులకు సిలిండర్‌కు 50 రూపాయలు చొప్పున పెంచటం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలతో బతుకులు ఎలా సాగించాలి.? అని ప్రజలు ఆవేదన చెందుతుంటే ప్రజల నెత్తిన గ్యాస్ సిలిండర్ల భారాన్ని వేయటం అమానుషమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సిలిండర్లపై కూడా ఈ భారం పడుతుందని, వెరసి ప్రజల మీద మోయలేని భారమవుతుందని పేర్కొన్నారు. గ్యాస్ ధర తగ్గించే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యం పెంచుతూనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల ధరలు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంపాదనల కంటే ఖర్చుల భారం పెరుగుతున్నదని, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో భారాలు తగ్గించి ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఇష్టారీతిన భారాలు మోపడం అక్షేపనీయమన్నారు పెంచిన ధరలు ఉపసంహరించే వరకు ప్రజలు ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ▶ 2లో

బాపట్లలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

భూసార పరీక్షలు తప్పనిసరి : ఎడిఎ

ప్రజాశక్తి-పర్చూరు : రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించు కోవాలని ఎడిఎ మోహన్‌రావు తెలిపారు. పర్చూరు మార్కెట్ యార్డులో నాలుగు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ రైతులు ప్రతి 3 సంవత్సరాలకు ఒక సారి భూసారా పరీక్షలు చేయుంచు కోవాలని సూచించారు . భూసార పరీక్షల వలన భూమిలో ఏయే పోషకాలు ఉన్నాయో తెలుసుకోవచ్చని తెలిపారు. ఏయే పోషకాలు ఎంత మోతాదులో మనం వేయ బోయే పంటకు ఎంత కావాలో తెలుసుకోవచ్చునని తెలిపారు. భూమిలో నత్రజని, భాస్వరం, పోటాష్ ఎరువులు ఎంత శాతం ఉన్నాయో తెలుసుకోవచ్చున్నారు. భూములు చౌడు భూములో, కాదో తెలుసుకోవచ్చునని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువులు సాగు చేసుకుని భూమిని సారవంతం చేసుకోవాలన్నారు. పంట పొలాలు ఖాళీగా ఉన్నపుడు జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తణాలు చల్లి, భూసారాన్ని వద్ధి చేసుకోవాలని తెలిపారు, భూసార పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒలు వేణుగోపాల్, సుధీర్ బాబు, మేరమ్మ, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది

కానిస్టేబుల్ రమేష్‌కు

పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి -వేటపాలెం

బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ప్రసాద్ పేటకు చెందిన కానిస్టేబుల్ బిల్లా రమేష్ మనస్తాపంతో తమ స్వగృహంలో ఫ్యానుకు ఉరివేసుకుని సోమవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఎస్‌పి తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు సారథ్యంలో పోలీసు లాంఛనాలతో స్థానిక స్మశాన వాటికలో రమేష్ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. బిల్లా రమేష్ మతి పట్ల ఎస్‌పి తుషార్ దూడి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రమేష్ మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.25,000 అందజేశారు.

CHANGE OF SURNAME

I, SUHASINI CHOPPARAPU (Old name), W/o. RAMESH BABU CHOPPARAPU, R/o. D.no: 39-8-19-1419, Gopal nagar 1st line, ongole, prakasam dt, AP - 523001. I Have Changed my surname as **SUHASINI SARE** (New name), W/o. **RAMESH BABU CHOPPARAPU**, Hereafter my name is known as **SUHASINI SARE** (New Name), W/o. **RAMESH BABU CHOPPARAPU**

CHANGE OF SURNAME

I, **SAJJA VIJAYA** (Old name), W/O **SAJJA NAGARJUNA BABU** resident of H.No.31-53-357, Karavadi Vari Veedhi, Opp. Vijetha Hospital, Satyanarayanapuram, Ongole, Prakasam District-523001, Andhra Pradesh. I have changed my surname as **SAPRAM VIJAYA** (New Name) W/O **SAJJA NAGARJUNA BABU** Hereafter my name is known as **SAPRAM VIJAYA** (New Name) W/O **SAJJA NAGARJUNA BABU**

దావాసమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం : 22/2011

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది

మరియు

మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ...ప్రతివాదులు

డి3 :- మారం కిరణ్ కుమార్ S/o (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2025 సంవత్సరము ఏప్రియల్ నెల 22వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 06-04-2025

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది,
చీరాల.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో **A.S. 5/2019**

బండారు బుజ్జి ... అప్పిలెంట్

Vs

బండారు సువార్త వగైరాలు ... రెస్పాండెంట్స్

To

R6 గుంజి నాగరాజు, **S/o.** పాపయ్య, **R7** గుంజి క్రిష్ణా, **S/o.** పాపయ్య, **R/o** ఏడు కొండలపాలెం, **H/o.** త్రోవగుంట గ్రామము, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పిలెంట్ దావా పరిహారము కోరి అప్పిలెంట్ దావా దాఖలు చేసి ఉన్నది కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.21-04-25 ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలెను. లేని యడల మీకు పరోక్షముగా తీర్మాణం చేయబడును.

వాయిదా: **21.04.2025**

స్థలం:దరిశి
తేది:08-04-2025

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, BL
అడ్వకేట్, దరిశి
సెల్:9440109385

వెట్టిచాకిరీ కోసం ఎస్టీలను అమ్మేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

ఎస్టీలను బయట వ్యక్తులకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. తమను తిరిగి ఎలిసేటిదిబ్బ వెళ్లాలని బెదిరిస్తున్నారని, లేకుంటే అశ్వేశ్వరరావుకు రూ.1.80 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమను బలవంతంగా ఆటోలో ఎక్కించి వెట్టిచాకిరీకి తరలించటానికి ప్రయత్నిస్తే పారిపోయి రేపల్లె డీఎస్పీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, గిరిజన సంక్షేమ శాఖ కార్మిక సంక్షేమ శాఖ అధికారులతో కమిటీ వేసి సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం

ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టిచాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి.శంకరరావు మంగళవారం ఆదేశించారు. తమను వెట్టిచాకిరీ చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన బాపట్ల కలెక్టర్‌ను చైర్మన్ అభినందించారు. వెట్టిచాకిరీ చేయించడంతో పాటు దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు.

అనాథ శిశువులను నా పిల్లల్లాగే చూసుకుంటా..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిందని, అలా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తక్షణమే సీసీ కెమెరాలు బిగించి వాటిని కలెక్టర్, ఎస్పీ, ఐసిడిఎస్ పిడి, డిఎం అండ్ హెచ్ఓ ఫోన్‌లకు అనుసంధానించాలన్నారు. 'వారిని నా పిల్లల్లా చూసుకుంటాను. సీసీ కెమెరాలలో నిరంతరం పర్యవేక్షిస్తా...' వారి మీద ఈగ వాలినా ఒప్పుకునేది లేదు. వారిని కొట్టినా,... తిట్టినా.. నా పిల్లలను కొట్టినట్లుగానే భావిస్తా.. తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటా..' అని మందలించారు. అనంతరం బాలసదన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాథ బాలికలు, పాక్షిక అనాథ బాలికల వివరాలపై ఆరా తీశారు. బాలికలంతా సమీపంలోని పాఠశాలకు వెళ్లడంతో వసతులు, సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. బంకర్ కాట్స్, బెడ్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలసదన్‌లోని గదులన్నింటినీ ఆయన పరిశీలించారు. బాలికలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ డి.రాధామాధవి, డిసిపిఓ పురుషోత్తం తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించే వరకు ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఐద్వా నాయకులు వై.అంజనీదేవి, కె.రాజేశ్వరి, పి.లక్ష్మి, వై.మల్లేశ్వరి, వి.విజయలక్ష్మి, కె.భారతి, ఎన్.కుసుమ, బి.జ్యోతి, కె.ఈశ్వరమ్మ, పి.సుజాత, యు.ఉష, పద్మ, ఎన్.నాగమణి, పి.పద్మ, సిహెచ్.రమణమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

బాపట్లలో సిపిఎం నిరసన

బాపట్ల: పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. కొండయ్య, టి .కష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ బండకు రూ 50 పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. పెంచిన గ్యాస్ బండ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వై.భాస్కరరావు, జయరావు, బాపట్ల పట్టణ నాయకులు కే.శరత్, సుభాషిని, స్పందన, గట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - పంగులూరు : పంగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని శనగల కొనుగోలు కేంద్రంలో జెజె -11 రకం శనగలు కొనుగోలు చేస్తున్నట్లు ఎఒ డి.సుబ్బారెడ్డి తెలిపారు. శనగల విక్రయాల్లో పాటించాల్సిన నిబం ధనల గురించి ఎఒ సుబ్బారెడ్డి పిఎసిఎస్ సిఇఒ లక్ష్మీ రైతులకు వివరించారు. శనగలు విక్రయించుకొనే రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. జేజే -11 రకం శనగలు క్వింటాకు 5,650 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు.

పాస్ పోర్ట్ పోయినది

కరణం హేమ తండ్రి ఆంజనేయులు అను నాకు చెందిన పాస్ పోర్ట్ పోయినది. (పాస్ పోర్ట్ నెంబర్. W 7685687) ఈనెల రెండవ తేదీన మా స్వగ్రామ మైన కొండ మంజులూరు నుండి పంగులూరు గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళుతుండగా, పాస్ పోర్ట్ ఉన్న బ్యాగు ఎక్కడో పడిపోయింది. తరువాత ఎంత వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

కరణం హేమ.
తండ్రి ఆంజనేయులు.
కొండ మంజులూరు (గ్రామం)
జె. పంగులూరు (మండలం)
బాపట్ల (జిల్లా)
సెల్..8374592535.

దావాసమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం : 155/2010

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది

మరియు

మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ... ప్రతివాదులు

డి3 :- మారం కిరణ్ కుమార్ S/o (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2025 సంవత్సరము ఏప్రియల్ నెల 22వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 06-04-2025

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది,
చీరాల.

దావాసమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం : 39/2011

రామనాథం మల్లిఖార్జునరావు ...వాది

మరియు

మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు ...ప్రతివాదులు

డి3 :- మారం కిరణ్ కుమార్ S/o (లేటు) వెంకయ్య, రామాలయం వీధి, నివాసము బెస్తపాలెం, చీరాల మునిసిపాలిటీ.

పై నెంబరు దావాలో మీరు దావా సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2025 సంవత్సరము ఏప్రియల్ నెల 22వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని,వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : చీరాల
తేది : 06-04-2025

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది,
చీరాల.

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.OP No : 52/2024

చేరెడ్డి పిచ్చిరెడ్డి ...పిటీషనర్

వర్సెస్

చెరెడ్డి శైలజ @ కొణతం శైలజ ...రెస్పాండెంట్

TO.

చెరెడ్డి శైలజ @ కొణతం శైలజ
భర్త చెరెడ్డి పిచ్చి రెడ్డి, వయసు 27 సంవత్సరాలు, హిందూ, గృహిణి, తండ్రి కొణతం శ్రీనివాస రెడ్డి,
నివాసము: ఉప్పలపాడు గ్రామము, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నంబరు గల పిటిషన్ను విడాకుల మంజూరు కొరకు మీపై దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వేసి ఉన్నారు. పై నెంబర్ పిటిషన్ తే:11-04 2025 దినమీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబర్ పిటిషన్ నందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తే:11-04-2025 దిన ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్ష మున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ:11-04-2025.
తేదీ:08-04-2025.
దర్శి

ఎంవి రమణ కిషోర్,
ముల్లా ఖాదర్ వలి,
పిటీషనర్ తరపు అడ్వకేట్స్
పొదిలి, దర్శి, ప్రకాశం జిల్లా.
సెల్ :9704764886.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD

O.S.NO 1940 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager (Law) **...Plaintiff**

AND

Sri Venkateswarlu Rajanampalli, S/o.Sri R.V. Seshaiah, aged about 59 years, Occ: RMP, Sole Proprietor, Venkatasairam Clinic, R/o.H.No.11-39, Reddygari Bazaar, Sai School, Chimakurthy, Prakasam District, A.P **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.4,16,453-61Ps. (Rupees Four Lakh Sixteen thousand four hundred and fifty three and sixty one Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 06-05-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-మద్దిపాడు

సిపిఎం మద్దిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని మద్దిపాడు బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచి ప్రజలపై భారాలు వేస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌పై రూ.2 పన్ను పెంచారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన అమ్మకు వందనం, మహిళలకు ఉచిత బస్సు, నెల నెలా రూ.1500 లాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఉచిత సిలిండర్ పథకం ద్వారా ఇస్తున్న డబ్బులు సగం మంది లబ్ధిదారులకు అందలేదని అన్నారు.

నిరసన తెలియజేస్తున్న కాలం సుబ్బారావు

బిజెపి అధికారంలోకి వచ్చాక మతోన్మాదాన్ని పెద్ద ఎత్తున పెంచటానికి కావలసిన ప్రయత్నాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. బిజెపి తన మతతత్వ విధానాలను కింద వరకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తుందనీ పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చి ముస్లిం ఆస్తులపై భవిషత్తులో పెత్తనం ప్రభుత్వానికి ఉంటుందనే విధంగా చెప్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగన్మోహన్ రెడ్డి ముగ్గురూ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పార్లమెంట్లో బీజేపీ ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రంలో మేము క్రిస్టియన్ మైనార్టీల కోసం పనిచేస్తామని చెబుతున్నారని మండిపడ్డారు. బిజెపి దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తానన్న సంక్షేమ పథకాలను అమలు చేయాలని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ఉబ్బా వెంకటేశ్వర్లు, కాసిం వెంకటరామి రెడ్డి, అనంతలక్ష్మి, కాకుమాను సుబ్బారావు, రామాంజనేయులు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచ ప్రాధాన్యాల లక్ష్య సాధనకు కృషి

డ్వామా పీడీ జోసఫ్ కుమార్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పంచ ప్రాధాన్యాల లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగమైన పంచ ప్రాధాన్యాలు (పశువులకు నీటి తొట్టెలు, పంట కుంటలు, చెరువుల పునరుద్ధరణ, పంట మరియు వరవ కాలువల పునరుద్ధరణ పని దినాలు) లక్ష్య సాధనకు చిత్తశుద్ధిగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో పశువులకు నీటి

మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్ కుమార్

తొట్టెలకు సంబంధించి వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి గ్రామంలో పశు సంవర్ధక శాఖాధికారులతో కలిసి ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి ఈనెలాఖరు లోగాగ వాటిని నిర్మించాలని తెలిపారు. ఇక పంట కుంటలకు సంబంధించి వర్షాకాలంలో నీటిని వడసి పట్టేందుకు ప్రతి రైతు తన పొలంలో ఈ కుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వచ్చే మూడు నెలల్లో జిల్లా వాప్తంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అలాగే చెరువుల పునరుద్ధరణ, చెరువులలో పూడిక తీసి నీటి సామార్థ్యం పెంచడంతో పాటు చెరువు కట్టలను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో పని కావాలని కోరే కూలీలకు ప్రతి ఒక్కరికీ పని కల్పించచడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉపాధి కూలీకి ప్రతిరోజూ రూ.307 వరకు వేతనం వచ్చేలా పనులు చూపాలని ఆదేశించారు. కేవలం నాలుగు గంటలు పని చేస్తే కూలీ గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి నేపథ్యంలో కూలీలు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, ఐదు మండలాల ఏపీవోలు, ఈసీలు, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని కీర్తిపాడు, గాజులపాలెం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద మోహన్ పర్యవేక్షణలో మంగళవారం దోమల నివారణ కొరకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా యూనిట్ ఆఫీసర్ ప్రతి ఇంటిని సర్వే చేసి జ్వరాలు ఏమైనా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. కాలవలలో అబేట్ మందు పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆశాలత, ఏఎన్ఎం మస్తాన్ బీ, ఎం ఎల్ హెచ్ పి అంబిక, హెల్త్ అసిస్టెంట్ దర్యా, హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్య పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి

ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని డాక్టర్ ఆనంద్ మోహన్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని జంగిల్ క్లియరెన్స్‌కు మంగళవారం పనులను తహశీల్దార్ మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు రూ.2 లక్షలు నిధులు కేటాయించినట్లు తెలియజేశారు. గ్రామంలోని జంగిల్ ఉన్న చోట్ల శుభ్రపరచడానికి అలాగే తహశీల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న అన్న ట్యాంక్ చెరువు చుట్టూ జంగిల్ క్లియరెన్స్ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాకాని శ్రావణి, డిప్యూటీ తహశీల్దార్, టిడిపి నాయకులు సింగిరి శ్రీను, లక్ష్మీనారెడ్డి, నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా, అక్రమ మద్యంపై ఉక్కు పాదం

మార్కాపురం ఏఈఎస్ దాసరి బాలయ్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నాటు సారా, అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్య హెచ్చరించారు. మంగళవారం యర్రగొండపాలెం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని యర్రగొండపాలెం, పెద్ద పిఆర్సీ తాండా, చిన్న పిఆర్సీ తాండా, నరాజాముల తాండా, మూలమడుగు, పిల్లికుంట తాండాలలో నవోదయం 2.0 మొబైల్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి పర్యటించారు. పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాన్–డ్యూటీ పెయిడ్ మద్యం, నాటు సారా, అనధికార మద్యం విక్రయ కేంద్రాలపై దాడులు మరింత ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. పాత నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేసి మద్యం డంపింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ముఖ్యమైన కింగ్ పిన్‌లను గుర్తించి, వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. అవసరమైతే

గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేసినా, విక్రయాలు జరిపినా, ఐదు నుంచి ఎనిమిది సంవత్సరాల పాటు కఠిన కారాగార శిక్షలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా నాటుసారా విక్రయిస్తున్నా, తయారు చేస్తున్నా, గంజాయి, అక్రమ మద్యం కలిగిన ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒంగోల్ వన్ సబ్ యూనిట్ అధికారి ఐ.సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, మెదడువాపు ,ఫైలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం నీటి నిల్వలో ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశాలను వెక్టార్ హైజీన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలకు నిర్దేశించిన గృహాలను సందర్శించి అక్కడ నీటి నిల్వలు ఉన్న తొట్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు, రుబ్బుడు రోలు, లెట్రిన్ గొట్టాలు, ఓవర్ ట్యాంకులు తదితర వంటి వస్తువులులలో నీటి నిల్వలు ఉంటే వాటిని శుభ్రపరచి ఎండబెట్టి వాటి మీద మూతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు వివరించాలన్నారు. 'దోమలు పుట్టరాదు– దోమలు కుట్టరాదు' అనే నినాదంతో ప్రజలకు వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిమ, సిహెచ్ఓ ఓంకార్, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు రైల్వే గేట్ వద్ద ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందిన గడ్డిపాటి శ్రీనివాస్ (44) మంగళవారం ఉదయం రైలు కింద పడి మృతి చెందారు. మంగళవారం ఉదయం వేకువ జామున ఈ సంఘటన జరిగింది. రైలు తగిలి శరీర భాగాలు చెల్లా చెదరుగా రైలు పట్టాలపై పడి ఉన్నాయి. మృతునికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. ఒంగోలు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాస్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘ టన మంగళవారం నాగులు ప్పలపాడు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో 216 జాతీయ రహదారిపై జరిగింది. వివరాల మే రకు.. మండలంలోని చదల వాడ గ్రామానికి చెందిన బేల్దారి మేస్త్రి హరిబాబు ద్విచక్రవాహనంపై నాగులుప్పల పాడు నుంచి స్వగ్రామమైన చదలవాడ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో హరిబాబు క్రింద పడి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకొని క్షతగాత్రున్ని ఒంగోలు ఆస్పత్రికి తరలించారు.

గాయపడిన హరిబాబు

అయ్యంబొట్లపల్లిలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అయ్యంబొట్లపల్లి గ్రామంలో పూజల సత్యనారాయణకు చెందిన పూరిళ్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అయితే అగ్నిమాపక కేంద్రం వచ్చే సరికే పూరి గుడిసె దగ్ధమైంది. దుస్తులు, వంటసామాగ్రి, కొంత నగదు, బియ్యం, కాలి బూడిదయ్యాయి. దీంతో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. నష్టపోయిన తనకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కాలిపోయిన ఇంటి వద్ద బాధితుడు

200 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కారంచేడు

చీరాల మండలం జాండ్రపేట నుంచి నరసరావుపేట వెళుతున్న 200 బస్తాల ప్రజా పంపిణీ బియ్యాన్ని కారంచేడు పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. చీరాల మండలం జాండ్రపేట నుంచి లారీలో 200 బస్తాల రేషన్ బియ్యాన్ని నరసరావుపేట వైపు తరలిస్తున్న లారీని కారంచేడులో తనిఖీలు చేస్తున్నప్పుడు గుర్తించామని ఎస్ఐ వెంకటరావు తెలిపారు. దీంతో అనుమానం వచ్చి స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి ఆ బియ్యం బస్తాలను రెవెన్యూ అధికారులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని గుండంచెర్ల గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.69,120 నగదు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకర్ సారథ్యంలో పెద్దారవీడు ఎస్ఐ పి.అనిల్‌కుమార్, స్పెషల్ బ్రాంచి ఎఎస్ఐ మాల్యాద్రితో పాటు పోలీసు సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేశారు. పట్టుబడిన జూదరులను కోర్టులో హాజరుపరిచారు.

నేల రహిత పంటల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి బాపట్ల

అధునాతన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడుల సాధనకు వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామీణ రైతులకు తమ పరిశోధన ఫలితాలను అందించాలని బాపట్ల మండల పరిషత్ అధ్యక్షుడు చిన్నిపోతుల హరిబాబు తెలిపారు. బాపట్ల ఎన్‌టిఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ప్రొటెక్ట్ సంస్థ ,అఖిల భారత వ్యవసాయ పరిశోధన గిరిజన ఉప ప్రణాళిక సౌజన్యంతో హైడ్రోపోనిక్స్ (నేల లేకుండా నీటిలో పోషకాలు కరిగి ఉన్న ద్రావణంలో మొక్కల పెంపకం) సాంకేతిక సాగు నిర్వహణపై బాపట్ల మండలం స్టువర్టుపురం ఆర్‌బికె వద్ద రైతులకు క్షేత్ర ప్రదర్శన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మారుతున్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు తెలియజేసి వ్యవసాయంలో అధిక లాభాలు ఆర్జించే దిశగా కషి జరగాలన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డిడి.స్మిత్ మాట్లాడుతూ నీటి కొరత, భూమి తగ్గుదల వంటి

నేల రహిత సాగుపై రైతుల వివరిస్తున్న శాస్త్రవేత్తలు

సమస్యలను అధిగమించేందుకు రైతులు ఆధునిక సాగు విధానాలవైపు దష్టి సాధించాలన్నారు. ఎస్‌టి రైతులకు, గృహిణులకు, నిరుద్యోగ యువతకు హైడ్రోపోనిక్స్ అనే మట్టిలేని సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణలో హైడ్రోపోనిక్స్ యొక్క ప్రయోజనాలు, విదేశీ పంటల సాగు, వ్యవసాయ ఆధారిత స్వయం ఉపాధి అవకాశాలు, నర్సరీ నిర్వహణపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. హైడ్రోపోనిక్స్ అంటే మట్టికి బదులుగా పోషకాలు కరిగిన ద్రావణంలో మొక్కలను పెంచే ఆధునిక సాగు పద్ధతి ద్వారా తక్కువ స్థలంలో 80 శాతం నీటి పొదుపుతో పంటలు పండించ వచ్చున్నారు. ఈ విధానంతో సాగుచేసిన పంటలపై కీటకాల ప్రభావం అంతగా చూపదన్నారు. లెట్యూస్, బోక్ చోయ్, బేసిల్, రెడ్ బెల్ పెప్పర్ వంటి విదేశీ కూరగాయలు శుభ్రమైన పద్ధతిలో పండించవచ్చున్నారు. ఆర్గానిక్ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉంటుందన్నారు. రైతులు హైడ్రోపోనిక్స్ ద్వారా కేవలం పంటలే కాదు, హైడ్రోపోనిక్ కిట్లు తయారీ, శిక్షణ ఇవ్వడం, మార్కెట్ విక్రయం వంటి వ్యాపార అవకాశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైడ్రో ఫోనిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.కృపావతి. జి.రవి బాబు, ఎస్. చంద్రా రెడ్డి , ఎన్. అశోక్ కుమార్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రెడ్డి , స్టువర్టుపురం ఉపసర్పంచిరాము, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఎలక్ట్రికల్ వెహికల్స్

సోలార్ ఎనర్జీపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

విద్యార్థులు ఎలక్ట్రికల్ వెహికల్స్ సోలార్ ఎనర్జీపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణ చేపట్టాలని సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బిటెక్ ఇఇఇ ఆఖరి సంవత్సరం చదువుతున్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు వీడ్కోలు సభ ధండర్ వాట్ 2కె25 మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీలు ఎలక్ట్రికల్ వెహికల్స్, సోలార్ ఎనర్జీపై దష్టిని సారించాలన్నారు. ఆధునిక టెక్నాలజీలను వినియోగించుకొని ఉన్నతస్థాయిలో స్థిరపడటానికి అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఇఇఇ విభాగాధిపతి ఎస్‌విడి. అనీల్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీలను ప్రజలకు అందుబాటులో తెచ్చి విద్యార్థులు సమాజాన్ని అభివద్ధి పథంలో నడిపించడానికి దోహద పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇఇఇ విభాగం మూడవ సంవత్సరం విద్యా ర్థులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఆఖరి సంవ త్సరం చదువుతున్న విద్యా ర్థులు తమ సందేశాలు అందజేశారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్ర మంలో సిఎస్.రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సావనీర్స్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె పురపాలక సంఘ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరించి మురుగు నీటిపారుదలకు తగు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. డ్రైనేజీ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాటా డుతూ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇటీవల మంత్రి సత్యప్రసాద్ రూ. రెండు కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఆ నిధులతో డ్రైనేజీని అభివద్ధి చేస్తూ ప్రధాన డ్రైన్లలో కలిపే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొం దించి ప్రధాన డ్రైనేజీలన్నీ అభివద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో డ్రైన్లు అవసరమైన ప్రాంతాలలో రహదారులు క్రాసింగ్ వద్ద కాలువల నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డైరెక్టర్ కమిటీ ఛైర్మన్ పి.మురళీధర్ రావు, కమిషనర్ సాంబశివరావు మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

పంట కాలువల మరమ్మతు

పనులు ప్రారంభించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గంలో పంట కాలువలు, డ్రెయిన్ల ఆధునీకరణ పనులకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జలవనరుల శాఖ అధికారులకు సూచించారు. స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో జల వనరుల శాఖ అధికారులు ,సాగు నీటి సంఘాల కమిటీలతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. కనీసం కాలువలో పార మట్టి గాని,గుర్రపు డెక్క గాని తొలగించిన దాఖలాలు లేవన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా సాగు నీటి సంఘాల కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు అవసరాలు తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో టెండర్లు పిలిచిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలవనురుల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరత్నం, బాపట్ల సబ్ డివిజన్ డిఇ జాకీర్ బాషా, ఎఇలు,సాగు నీటి సంఘాల అధ్యక్షులు , ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

'ఫోర్ ఫ్రంట్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కొల్లూరు

గుంటూరులో మూడవ సౌత్ ఇండియా –2025 ఫ్రెండ్లీ కరాటే టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో కొల్లూరు ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. కటా విభాగంలో మొదటి టీం మొదటి బహుమతి, రెండో టీం ద్వితీయ బహుమతిని సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ పులివర్తి సోమయ్యను స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్ పాల్, ప్రిన్సిపల్ అనితా కుమారి రాజన్, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్గనైసేషన్ ప్రతినిధులు

మహిళకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చీరాల

గుండె ఆపరేషన్ చేయించుకొనేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మహిళకు అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. చీరాల మండలం ఓడరేవు పంచాయతీ సునామీ కాలనీకి చెందిన చోడిపల్లి సీత వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులకు గురవుతోంది. ఈ విషయం గురించి తెలుసుకున్న అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ప్రతినిధులు మంగళవారం వాడరేవు లోని ఆమె గహం వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం విఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రొఫెటర్ గోపాలం రామస్వామి, శశికళ దంపతుల చేతుల మీదుగా రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దాతలు స్పందించి సీత వైద్యఖర్చుల నిమిత్తం తమ వంతు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాటూరి అనీల్ కుమార్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, ఉప్పాల మురళి, చందనం రాజేష్,ఎ.స్.కె నజరుల,ఎస్‌కె. జిలాని, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో నిర్వాహకులు

అలరించిన నాట్య ప్రదర్శన

ప్రజాశక్తి-బాపట్ల

శ్రీరామ నవమి ఉతవాల్లో భాగంగా బాపట్ల రథం బజార్‌లో నవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను చూపరులను ఎంతోగానో అలరించాయి. వైష్ణవి కూచిపూడి నాట్య కళానికేతన్ చిన్నారుల ప్రదర్శించిన కూచిపూడి నాట్యం ప్రత్యేక ఆక్షరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బూర్గుల సంగమేశ్వర శాస్త్రి, ఫణిరాజ శయన్, వల్లూరి భావన్నారాయణ, చొప్పకట్ల వైష్ణవి, జస్విశ్రీ, శ్వేతు మాధవి, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి

'డెహ్రాడూన్' సమావేశంలో మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

మాట్లాడుతున్న మంత్రి స్వామి

సిఎం చంద్రబాబునాయుడు తన విజన్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. డెహ్రాడూన్‌లో రెండో రోజు చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పి-4పై ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రి డోలా మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి-ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం పేదలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటికి అదనంగా ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. వృద్ధులకు, ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నామన్నారు. రూ.143 కోట్లతో సంక్షేమ హాస్టల్లో మరమ్మతులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి స్వామి ధన్యవాదాలు తెలిపారు.

పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 'పెన్షన్ సవరణ బిల్లు' తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శేషయ్య, సిహెచ్.రాంబాబు, కోశాధికారి బీవీ.రావు, గౌరవాధ్యక్షులు ఎవి పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు భారత దేశంలో పెన్షన్ విధాన మార్పు కోసం సుప్రీం కోర్టు ద్వారా పెన్షన్ సాధించిన 'డి ఎస్ నకారా' 101వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పెన్షన్ రద్దు చేయటం, సవరణ చేసే హక్కు ప్రభుత్వానికి లేదని నాటి సుప్రీం కోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని సవరణ బిల్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెన్షన్ సవరణ చట్టం చేయడంలో చూపిన ఉత్సాహం 8వ వేతన సంఘ కమిటీని నియమించటంలో చూపలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 11వ వేతన కమిటీ గడువు ముగిసి 22 నెలలు కావస్తున్నప్పటికీ 12వ వేతన కమిషన్‌ను నియమించకపోవడం విచారకరమన్నారు. వేతన సంఘాలను నియమించే వరకు ఉద్యోగులకు, పెన్షనర్లకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.



తహశీల్దార్ సిహెచ్.పద్మావతికి అర్జీ ఇస్తున్న నాయకులు

చేనేత కార్మికులకు ఇచ్చిన

హామీలు అమలుచేయాలని ధర్నా

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేసిన హామీలను వెంటనే అమలు పరచాలని రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం చెరుకుపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ బకాయిలను మూడు త్రైమాసికాలకు గానూ ఐదు కోట్ల రూపాయలు విడుదల చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ కార్మికులకు సొమ్ము అందలేదని, వెంటనే విడుదల చేయాలని కోరారు. వర్క్ షెడ్లు నిర్మించుకొని రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ కొంతమంది కార్మికులకు 60 వేల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సంఘాలకు ప్రభుత్వం బకాయి ఉన్న 156 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలన్నారు. బోగస్ చేనేత సంఘాలను రద్దు పరిచి.. పనిచేస్తున్న చేనేత సంఘాలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం కార్మికులతో కలిసి తహశీల్దార్ సిహెచ్.పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, సభ్యులు గొట్టిముక్కల నాగమురళీకృష్ణ, రాజోలు చేనేత సహకార సంఘం మాజీ మేనేజర్ బిట్రా వీరమోహన్‌రావు, సుబ్బారావు పాల్గొన్నారు.

రుణ ప్రణాళికలు సమగ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణ, జీవనోపాధుల ప్రణాళికల ప్రక్రియ వాస్తవ అంచనాలకు తగినట్లు ఉండేలా నమోదుచేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరక్టర్ టి.నారాయణ సూచించారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్న స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణప్రణాళిక నమోదు ప్రక్రియలో భాగంగా మంగళవారం నాడు జిల్లాలో మద్దిపాడు, తాళ్లూరు, ముండ్ల మూరు, కురిచేడు, దొనకొండ మండలాల్లో జరుగుతున్న నమోదు ప్రక్రియను ఆయన నేరుగా పరిశీలించారు. గతంలో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాలతో పాటు స్త్రీనిధి వంటి వాటి నుండి రుణసదుపాయం కల్పించారన్నారు. దీంతో సంఘం సభ్యులు కొందరు అవసరం లేనప్పటికీ రుణం లభించేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సభ్యుల వారీగా కుటుంబ అవసరా లకు, జీవనోపాధుల ద్వారా ఆదాయాభివృద్ధికి కావాల్సిన పెట్టుబడి రుణ ప్రణాళిక తయారు చేసుకోవటం ద్వారా అవసరమైన సమయా ల్లోనే రుణాలు అందించేలా పథకాలు రూపొం దించినట్లు ఆయన వివరించారు. ఆయన వెంట వెలుగు ఆయా మండలాల ఏపిఎంలు, సీసీలు ఉన్నారు.

తనిఖీలు చేస్తున్న పాండురంగారావు

విద్యుత్ విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డివిజన్ పరిధిలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు మంగళవారం నాడు దాడులు నిర్వహించారు. 40 బృందాలుగా ఏర్పడి.. 3020 సర్వీసులను తనిఖీ చేశారు. మాల్ ప్రాక్టీస్ కింద 22 కేసులు నమోదు చేసి.. రూ.95 వేలు, అడిషనల్ లోడ్‌కు సంబంధించి 97 సర్వీసులకు రూ.5,03,750 అపరాధ రుసుము కింద పెనాల్టీ వేశారు. ఈ ప్రత్యేక దాడుల్లో ఇఇ మాకినేని హరిబాబు, డిఇఇ టి.హైమావతి, ఒంగోలు టౌన్ డిఇఇ కెవి.పాండురంగారావు, ఒంగోలు ఆర్2 డిఇఇ శ్రీకాంత్, డి1 ఏఈ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్విస్ ఫ్యాకల్టీ దాయనేని ప్రవీణకు డాక్టరేట్

అభినందించిన కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రవీణను అభినందిస్తున్న ఛైర్మన్ డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు క్విస్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఈ విభాగానికి చెందిన దాయనేని ప్రవీణ డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలో భారత్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె పిహెచ్‌డి పొందారు. డేటా సైన్స్ ఎనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఇన్ మైనింగ్ బయలాజికల్ డేటా అంశంలో డాక్టర్ శివరామన్ పర్యవేక్షణలో రీసెర్చ్ చేసిన ప్రవీణ పరిశోధనా పత్రం సమర్పించటంతో పిహెచ్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణను క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, ఐక్యూఏసీ హెడ్ డాక్టర్ ప్రశాంత్, సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ బుజ్జిబాబు పాల్గొని అభినందించారు. పిహెచ్‌డి వచ్చేందుకు సహకరించిన కాలేజ యాజమాన్యానికి ప్రవీణ ధన్యవాదాలు తెలియజేశారు. పిహెచ్‌డి అందుకున్న డాక్టర్ దాయనేని ప్రవీణను భర్త దాయనేని ధర్మ, కుటుంబ సభ్యులు సత్యప్రసాద్, విజయలక్ష్మి, చార్యతిదేవి, రాజి, రిక్షిక, నిహారిక, మాదాల ప్రసాద్, వెంకట రాణి, త్రివేణి, సందీప్, మౌనిక, రేవంత్, ప్రతీక్, సమిత అభినందనలు తెలియజేశారు.

21న మోడల్ ఆన్‌లైన్ ఇఎపి సెట్

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరాస్వామి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈ నెల 21న ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ(ఇఎపి) మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరాస్వామి తెలిపారు. మంగళవారం నాడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎగ్జామ్ పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.వినోద్ మాట్లాడుతూ అధ్యయనం-పోరాటం అనే నినాదంతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఒక వైపు విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూనే.. మరో వైపు విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ క్యాంపులు, కెరీర్ గైడెన్స్ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈఏపీ సెట్ రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష పట్ల అవగాహన పెంచి, ముందస్తు ప్రిపరేషన్ కోసం ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ముందు దస్తుగా 8328310943 , 9490300412 ఈ నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. పలు కాలేజీలతో పాటు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం నుండి పరీక్షా కేంద్రం పేస్ కాలేజీ వద్దకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఒంగోలు నగర కార్యదర్శి ఆనంద్, దేవా పాల్గొన్నారు.

క్రీడలలో పోలీసులు సత్తా చాటాలి

- 'స్విమ్మింగ్'లో జాతీయ స్థాయిలో ప్రతిభ
- బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి
- ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాగబ్రహ్మారెడ్డిని అభినందిస్తున్న ఎస్పీ

పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచేవారిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ నాగబ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్‌లో సాధించిన మెడల్స్‌తో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా, చందోలు పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 ఫిబ్రవరి 2న విజయవాడలో జరిగిన 25వ కష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటాడు. దుర్గా ఘాట్ నుండి ఈదుకుంటూ 1.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాలలో పూర్తిచేసి విజేతగా నిలిచాడు. 2025 మార్చి 24 నుండి 28 వ తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఆక్వాటిక్స్ క్లస్టర్ చాంపియన్‌షిప్ 2024-25 పోటీలలో పాల్గొని సత్తా చాటాడు. ఇతడు గతంలో కూడా స్విమ్మింగ్ పోటీలలో నాలుగు మెడల్స్ సాధించాడు. ఎస్పీ మాట్లాడుతూ చందోలు కానిస్టేబుల్ పిట్టు నాగబ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో సత్తాచాటి మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది బ్రహ్మారెడ్డి స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

గోల్డ్ మెడల్ అందుకుంటున్న దుర్గాప్రసాద్

'బండారు'కు బిటెక్‌లో గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-సిఎస్.పురం

పద్మశాలియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఎస్‌పురంకు చెందిన బండారు వెంకటాద్రి కుమారుడు వెంకట దుర్గాప్రసాద్ బిటెక్ ఆటోమొబైల్ ఇంజనీర్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. కోయంబత్తూర్‌లోని హిందుస్థాన్ యూనివర్సిటీలో బిటెక్ ఆటోమొబైల్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు దుర్గాప్రసాద్‌కు గోల్డ్ మెడల్ అందజేసి సత్కరించారు.

ఆధార్ కార్డు తీయించుకునేందుకు వచ్చిన ప్రజలు

ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి కోరారు. గ్రామంలో ఆరేళ్లలోపు పిల్లలందరికి ఆధార్ తీయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు నందు ఏమైనా తప్పు ఉన్నట్లయితే సవరణలు, కాని కొత్త ఆధార్ కార్డులు తీయించుకునేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. 27 దరఖాస్తులు వచ్చినట్లు డిజిటల్ అసిస్టెంట్ మమత తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణయ్య పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

గుంటిగంగ వందో వార్షికోత్సవం

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామంలోని శ్రీ గుంటిగంగ భవాని అమ్మవారి తిరుణాల సందర్భంగా తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని ఆలయ ఇఒ కుంటుపల్లి వాసు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మవారి 100వ వార్షికోత్సవ తిరుణాల జాతర ఆహ్వాన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దారం సుబ్బారావు ఉన్నారు.

సిఐ కి ఫిర్యాదు చేస్తున్న వైస్ చైర్మన్ జైసన్ బాబు

మున్సిపల్ కమిషనర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - చీరాల

మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించకుండా మున్సిపల్ కార్యాలయ గేటుకు తాళాలు వేయించి దళితుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన కమిషనర్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వైస్ చైర్మన్ జైసన్ బాబు, వైసిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ వన్ టౌన్ సిఐ సుబ్బారావుకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజాశక్తి - దొనకొండ

గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక సచివాలయం ఆవర ణలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో ఏ ఒక్కరూ సమస్యలతో ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నట్లు చెప్పారు. చిన్న చిన్న సమస్యలకు అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ త్రిప్పు కోకుండా సహకరించాలని సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు తీసుకుని తక్షణ పరిష్కారం చేయదగిన సమస్యలను

ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

పరిష్కరించారు. మిగిలిన సమస్యలను విచారించి నిర్దేశించిన గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాదర్బార్‌లో 197 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ శ్రీదేవి, జడ్పిటిసి సుదాకర్, టిడిపి మండల అధ్యక్షుడు శివకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలకు జిరాక్స్ మిషన్ బహూకరణ

ప్రజాశక్తి-దర్శి

మోడీ ఎంటర్‌ప్రైజెస్ చైర్పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బినా మోడీ మండలంలోని చంద లూరు, బోధనంపాడు పాఠశాలలు మంగళవారం సందర్శించారు. పిల్లలతో మమేకమై వాళ్ల చదువుల గురించి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు కావాల్సిన సదుపాయాలు అందజేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. దీనికి అనుగుణంగా చందలూరు పాఠశాలకు సైకిల్ స్టాండ్ నిర్మాణం పనులు వేగంగా జరిగేలా చూస్తున్నారు. రెండు కంప్యూటర్లు, ప్రింటర్ కం జిరాక్స్ మిషన్ అందజేశారు. బోధనంపాడు పాఠశాలకు ఒక కంప్యూటర్, ప్రింటర్ కం జిరాక్స్ మిషన్ అందజేశారు.

చందలూరు పాఠశాలకు జిరాక్స్ అందజేస్తున్న కోఆర్డినేటర్లు

కార్యక్రమంలో జీపిఐ లోకల్ మేనేజర్స్, స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. దాతలకు ఉపాధ్యాయులు, పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల 'స్వయం ఉపాధి'కి కృషి

ప్రజాశక్తి - దొనకొండ

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లో బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఉచిత సిలిండర్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. మహిళలు కుట్టు శిక్షణను పట్టుదలతో నేర్చుకొని ఆర్థికంగా స్థిరపడాలని

కుట్టు శిక్షణ ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

కోరారు. కూటమి ప్రభుత్వం కల్పించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ శ్రీదేవి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి - కనిగిరి

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రజలకు సమృద్ధిగా నీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. తన చైర్మన్ ఛాంబర్‌లో కమిషనర్, అధికారులు, సచివాలయ ఎమినిటీస్ సెక్రటరీలతో నీటి ఎద్దడిపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వార్డుల్లో ఎప్పటికప్పుడు పైపులైన్లు, బోర్లను పరిశీలించి లీకేజీలు ఉంటే వెంటనే బాగు చేయాలని ఆదేశించారు. వార్డుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసర

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ గఫార్

మైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. నీటి సమస్యపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కమిషనర్ డానియేల్ జోసఫ్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి నీటి సమస్య తలెత్తకుండా శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇలు కోటేశ్వరరావు, మాధవరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

'వైసిపి అధికారంలోకి వస్తేనే మళ్లీ పథకాలు'

ప్రజాశక్తి-దర్శి

వైసిపి అధికారంలోకి వస్తేనే మళ్లీ పేద ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజంపల్లి ముసినది సమీపాన ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల సందర్భంగా పొదిలి మండలం కుంచపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభపై వైసిపి మార్కాపురం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబుతో కలిసి మాట్లాడారు. తొలుత తన తల్లి, జెడ్‌పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఒక్క పథకం అమలు కాలేదని విమర్శించారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డితో పాటు కుంచెపల్లి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

సంస్కృతికి ప్రతీక తిరునాళ్ల

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రాజంపల్లిలో సోమవారం రాత్రి ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల మహోత్సవంలో తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత సాగర్ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై మాట్లాడారు. తిరునాళ్లు మన సంస్కృతికి ప్రతీకలని అన్నారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనలో ప్రజలు ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేష్‌బాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని అన్నారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో అభివృద్ధి వైపు నడక ప్రారంభమైందన్నారు. ఐదేళ్లు నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. అన్నిటికి సిద్ధపడి రాబోయే 25ఏళ్ల నియోజకవర్గ ప్రజలతో ప్రయాణం కొనసాగించాలని నిర్ణయించుకొనే తాను వచ్చినట్లు చెప్పారు. అందరి సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కుంచేపల్లి, రాజంపల్లి టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, వజ్జా శ్రీనివాసరావు, దామ క్రిష్ణ, దారం సుబ్బారావు, పందు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - దొనకొండ

దొనకొండ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ నాగూర్‌వలి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 20 గ్రామాలకు అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తల్లిపాలు అమృతంతో సమానం

ప్రజాశక్తి - పంగులూరు

తల్లిపాలు బిడ్డకు అమతంతో సమానమని, పుట్టిన వెంటనే శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని ముప్పవరం సెక్టర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ తెలిపారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఎంతో అవసరమని చెప్పారు. తల్లిపాలు తాగినందువలన బిడ్డకు అనేక రకాల వ్యాధులు దూరం అవుతాయన్నారు. చిన్నారుల తల్లులు తప్పనిసరిగా కేంద్రాల్లో ఇచ్చే ఆహార పదార్థాలను తినాలన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈనెల 8 నుంచి 22 వరకూ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు లత, సుకన్య ,రజనీ, పిరాబి, అన్నమ్మ, సులోచన, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

భట్టిప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

భట్టిప్రోలు : అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భట్టిప్రోలులో పోషణ్ పక్వాడపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీని జడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడియస్ ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎసిడిపిఒ విజయ రాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం కేన్సర్ కారకమని తెలిపారు. ఎంపిడిఒ వెంకటరమణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. చిన్నారుల ఎదుగుదలకు వారిలో అక్షర పరిజ్ఞానాన్ని గుర్తించే విధంగా అంగన్‌వాడీలు ఆటపాటలతో కూడిన విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

చుండూరు : చుండూరు హైస్కూల్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి .శకుంతల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ 1000 రోజుల సంరక్షణ, లబ్ధిదారులు సమంత ట్రాక్టర్లు నమోదు చేసుకునే విధానంపై ప్రచారం చేయాలన్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం, ఊబకాయం లో నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారపు జీవనశైలి అలవాట్లు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజారావు, హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : పౌష్టికాహార లోపం కలిగే నష్టాల గురించి పిల్లల తల్లులకు, బాలింతలకు అంగన్‌వాడీలు అవగాహన కల్పించాలని సిడిపిఒ జి.సుభద్ర తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పోషణ పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ పోషణ పక్వాడ పక్షోత్సవాలు ఈనెల8 నుంచి 22 వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి- చీరాల

రాజకీయ పార్టీల నాయకులకు ఓటర్ల నమోదు విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని ఆర్‌డిఒ టి. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ 218 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, అసౌకర్యాలు, ఓటర్ల సంఖ్య, కొత్త ఓట్ల నమోదు, మృతుల ఓట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం చీరాల నియోజకవర్గంలో 98,860 పురుషులు, 1,04,094 మహిళలు, థర్డ్ జెండర్స్ 87 కలిపి మొత్తం 2,02,977 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఓటర్ల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలకు ఏమైనా అనుమానాలు ఉంటే నివత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చీరాల తహశీల్దారు గోపికష్ణ, సిపిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు, టిడిపి నాయకులు, కీర్తి ప్రసాద్, గజవల్లి శ్రీనివాసరావు,జనసేన పార్టీ నాయకుడు గూడూరు శివరాం ప్రసాద్, బిజెపి నాయకులు పింజెల భరణిరావు, తడవత్తి చంద్ర, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శీలం రవి, బిఎస్‌పి నాయకుడు భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లెల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు

'వేములపల్లి' పోరాట స్ఫూర్తిని

యువత ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

బాపట్ల నియోజకవర్గ తొలి శాసన సభ సభ్యులు వేములపల్లి శ్రీకష్ణ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. వేములపల్లి శ్రీకష్ణ 25వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని బేతపూడి గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గెలుపొంది పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు వేములపల్లి శ్రీకష్ణ అని తెలిపారు. వేములపల్లి ఆదర్శాలను పునికిపుచ్చుకుని ప్రజా శ్రేయస్సు కోసం పార్టీ కార్యకర్తలు ఉద్యమించాలని కోరారు. తొలుత సిపిఐ రేపల్లె ఏరియా సీనియర్ నాయకుడు మేకా రామకోటేశ్వరరావు 11వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. రామ కోట్టేశ్వరరావు పాత రేపల్లె తాలూకా పేదలకు నివేశన స్థలాలు కోసం రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి చొక్కాకుల శివ శంఖర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, శివరామకష్ణ, రమేష్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారానికే..

మన వార్డు- మన ఎమ్మెల్యే : నరేంద్ర వర్మ

ప్రజాశక్తి -బాపట్ల

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేసేందుకే మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేనన నరేంద్ర వర్మ తెలిపారు. 2వ వార్డులో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తక్షణమే అధికారులను సమన్వయం చేసిఆయా సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు. అనంతరం పట్టణంలో 5వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ,డిఇ కృష్ణారెడ్డి , టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు , సందు సాంబశివరావు, అంకాల శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ఇంటి పన్నులపై రాయితీ : కమిషనర్

ప్రజాశక్తి - రేపల్లె

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పనులు ఖాళీ స్థలం పనులు ఏక మొత్తంలో ఏప్రిల్ 30లోపు ముందస్తుగా చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కె. సాంబశివరావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు సెలవు రోజుల్లో కూడా కూడా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా పనులు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

డాక్టర్ శామ్యూల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

చీరాల పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో హోమియో పితామహుడు,శాస్త్రవేత్త, డాక్టర్ శామ్యూల్ హనిమాన్ జయంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియో పిజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ ప్రతినిధులు హనిమాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత సూపరింటెండెంట్, ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ డేగల శ్రీనివాస్, చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకష్ణ,డాక్టర్ గవీష్, డాక్టర్ మురళీకష్ణ,డాక్టర్ ప్రదీప్,డాక్టర్అశోక్ కిరణ్, వలివేటి మురళీకష్ణ, శ్రీనివాస బాబు, శీరాం రమేష్,డి. వి.సురేష్, జివై.ప్రసాద్, ప్రతాప్, నారాయణమూర్తి, రోటరీ,వాకింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ అధ్యక్షుడిగా గోపి

ప్రజాశక్తి-బాపట్ల

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా బండ్రెడ్డి గోపి, గౌరవాధ్యక్షుడిగా వేజెండ్ల శ్రీనివాసరావు , ఉపాధ్యక్షుడిగా కందేపు శ్రీకాంత్ ,కార్యదర్శిగా బత్తులు సురేష్, సంయుక్త కార్యదర్శిగా నల్లపాటి కిషోర్ ,కోశాధి కారిగా జోగి సువర్ణ రాజు , కార్యవర్గ సభ్యులుగా ఇబ్రహీం బేగ్ , బొగ్గవరపు శివ ,తన్నీరు గోపి , మద్దిబోయిన గోపి ,బండ్రెడ్డి అంకమ్మరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి- కారంచేడు

కారంచేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె. నేతాజీ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. సమావేశంలో ప్రాథమిక విద్యాశాఖ ,వైద్య ఆరోగ్యశాఖ ,వెలుగు, తాగునీరు, ఉపాధి హామీ, రెవెన్యూ, గహ నిర్మాణ ,విద్యుత్ ,రోడ్లు భవనాలు, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖ ,నాగార్జునసాగర్ ప్రాజెక్టు శాఖ, రవాణా ,పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్డబ్ల్యుఎస్, డ్రైనేజీ తదితర శాఖల పనితీరుపై చర్చించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

యథావిధిగా కొనసాగనున్న వైద్యసేవలు

ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో వైద్యసేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి. హేమంత్ కుమార్ తెలిపారు. కొన్ని మీడియా, సోషల్ మీడియాలలో గడచిన 24 గంటలలో వచ్చిన కథనాలు చూసి ప్రజలు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశ) భేటీలో పెండింగ్ బిల్లుల చెల్లింపుపై హామీ ఇచ్చారన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలందరూ వారి అవసరాన్ని బట్టి యథావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రైవేట్ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో ఉచితంగా పొందవచ్చన్నారు. ప్రజలు ఎవరైనా ఎన్టీఆర్ వైద్యసేవలు పొందటంలో ఇబ్బంది పడుతుంటే వెంటనే ఆ హాస్పిటల్ వైద్యమిత్ర, టీం లీడర్ లేదా జిల్లా సమన్వయకర్తకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

హేమంత్‌కుమార్

బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సఖి వన్ స్టాప్ సెంటర్‌లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గృహ హింస నుంచి రక్షణ కోరి వచ్చే బాధిత మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ రక్షణ కవచంలా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఏర్పాటైన సఖి వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. సమాజంలో వివిధ రకాలుగా గృహ హింసకు మహిళలు గురవుతున్నారని చెప్పారు. మహిళ హక్కులకు భంగం కలిగించే పరిస్థితి, లైంగిక అవేధింపులు, తదితరమైన ప్రమాదంలో అన్న మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకే సఖి వన్ స్టాప్ సెంటర్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయన్నారు. జిల్లాలో ఎక్కడనుండైనా, ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లోనైనా మహిళలు ఉన్నట్లు సమాచారం వస్తే తక్షణమే సఖి వన్ స్టాప్ సెంటర్ తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితులలో గురికారాదన్నారు. అత్యవసరంగా బాధిత మహిళలు ఈ కేంద్రానికి వస్తే ఐదు రోజులపాటు ఆశ్రయం కల్పించే అంశాలపై ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ఓ బాధిత మహిళతో కలెక్టర్ మాట్లాడారు. న్యాయ సలహాలు, సేవలు, వసతి సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఇక్కడ 14 పోస్టులలో 11 మాత్రమే భర్తీ కాగా, ఒక్కొక్కరిని పిలిచి, వారి విధుల నిర్వహణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కేంద్రానికి పురుషులను ఎట్టి పరిస్థితులలో అనుమానించరాదన్నారు. ఎవరూ ఇక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తే బాధిత మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆయన వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి రాధ మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

గ్యాస్ ధరలను తగ్గించాలని

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్‌పై వేసిన ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని కోరుతూ మండలంలోని పేర్నమిట్టలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గ్రామంలోని పశువైద్యశాల వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ నిరంతరం ప్రజలపై భారాలు వేస్తోందని విమర్శించారు. ప్రపంచ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గుతూ ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించకుండా రోజురోజుకూ పెంచుతోందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సంపదను దోచిపెడుతూ.. వారికి రాయితీలు ఇస్తూ ప్రజలపై భారాలు వేస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టినా వాటిని వసూలు చేయడం లేదన్నారు. గ్యాస్ పెంచడం ద్వారా ప్రజలపై సుమారు పది వేల కోట్ల రూపాయలు భారం పడుతుందని విమర్శించారు. కంపెనీలకు రాయితీలిస్తూ ప్రజల మీద భారాలు వేయడం దుర్మార్గమని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గుతున్నా దేశంలో పెట్రోల్, డీజిల్‌పై సుంకాన్ని పెంచడం ప్రజల సంపదను దోచుకోవడమేనన్నారు. కార్యక్రమంలో సీపీఎం శాఖా కార్యదర్శి అన్నం వెంకట సుబ్బారావు నాయకులు దాసరి చిన్నబాబు, ఉంగోరాల రామకష్ణ, ఆముదాల కోటేశ్వరరావు, జూపూడి వీరనారాయణ, పొత్తూరి చిన్న శేషయ్య, ఎస్ నరసింహ రావు, కె అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు, ప్రజలు

పౌష్టికాహార పక్షోత్సవాల విజయవంతానికి కృషి

- ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయాలి
- ప్రజలను భాగస్వాములను చేయండి
- పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) విజయవంతంగా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జరిగిన 7వ పౌష్టికాహార పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు భాగంగా రోజు వారీగా నిర్వహించు కార్యక్రమం వివరాలను ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి 1000 రోజుల గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించటం, లబ్ధిదారులు స్వయంగా వారంతట వారే పోషణ్ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానంపై ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సిఎంఎఎం) అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత కలిగిన కిశోర బాలికలు, హై రిస్క్ గర్భిణీలు, ఊబకాయ పిల్లలు, బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వీటితో పాటు పౌష్టికాహారం ఆవశ్యకతను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో ఐసిడిఎస్., విద్య, హెల్త్, ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ పిడి హేన సుజన 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. ఈ సందర్భంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలుకు సంబంధించి ప్రచురించిన గోడ స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీహరి, ఐసిడిఎస్ సిడిపిఓ లు, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పక్షోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి: ఐద్వా

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజలపై మోయలేని భారాలు మోపటం దుర్మార్గమని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విమర్శించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎల్బీజీ భవన్ లో మంగళవారం జరిగింది. సంఘ జిల్లా సహాయ కార్యదర్శి జి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాము తిరిగి అధికారంలోకి వస్తే ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చి బీజేపీ ప్రజలను మోసగించిందని ఆరోపించారు. ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక సంపన్నులకు రాయితీలు ప్రకటిస్తూ, సామాన్యులపై భారాలు మోపుతుందని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు 900 చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం భారాలు మోపుతున్న మోడీ మాటలకి చేతలకి పొంతన లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పి-ఫోర్ విధానాన్ని తీసుకొస్తానని చెబుతూ పోటీలు పడి ప్రజల మీద భారాలు వేయటం సరికాదని అన్నారు. గ్యాస్ భారాలకు వ్యతిరేకం గా ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు యన్.మాలతి, ఎస్కె. నాగూర్ బి, కె. రాజేశ్వరి, కె. లక్ష్మీప్రసన్న, బి. రాజ్యలక్ష్మి, బి. పద్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

జిల్లా ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్లో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 10వేల కుటుంబాలకు పాడి పశువులను అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు లబ్దిదారుల ఎంపిక చేయాలని పశు వైద్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రెండు పశువుల చొప్పున ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు శ్రీనిధి ఉన్నతి, బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పశువుల పంపిణీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణ లక్ష్యాలను ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వికలాంగులు మరియు హెల్త్ పెన్షన్ల విషయమై పి డి డి ఆర్ డి ఏ తో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో 10 వేల ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు లక్ష్యంగా నిర్దేశించిందని ఆయన తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఒక్కొక్క పంచాయతీలో 50 ఎకరాల చొప్పున స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ పి డి ను ఆయన ఆదేశించారు. ఆ స్థలంలో బోర్లు వేయించి వాటి ద్వారా గడ్డిని పెంచాలన్నారు. ఆ స్థలంలో పెరిగిన గడ్డిని ప్రతి ఇంటికి అందజేసి నామమాత్రంగా డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఆ డబ్బును ఆ సంఘాల అవసరాలకు వాడతారని ఆయన తెలిపారు. ఇందు కోసం రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఎంపీడీవోలు, ఎల్డీఎం, జిఎండిఐసి, ఎన్నారైజిఎస్, డిప్యూటీ జెడ్పీ సీఈవో, ఏడి హార్టికల్చర్, డిపిఓతో సమన్వయం చేసుకొని ఒక ప్రణాళిక తయారు చేయాలని డిఆర్డిఏ పిడికి ఆయన సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అన్నా క్యాంటీన్ల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌కి వచ్చే వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. వారి నుండి ప్రజాభిప్రాయం సేకరించాలని తెలిపారు. అన్న క్యాంటీన్‌కి వచ్చే వారికి సంతృప్తికరమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాలలో శానిటేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ, పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త కనపడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, డిఆర్డిఏ పిడి కె.శ్రీనివాసరావు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.